

శుక్రవారం హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి -సిటీబ్యూరో


నమస్తే తెలంగాణ

# హైదరాబాద్

హైదరాబాద్- మేడ్చల్

I | హైదరాబాద్, శనివారం 14 జూన్ 2025 | HYDERABAD


## మేడ్చల్ కలెక్టర్‌గా మను చౌదరి బాధ్యతలు



మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌కు వచ్చిన ఆయనకు ముందుగా కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్లు కలెక్టర్‌కి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

- మేడ్చల్, జూన్13(నమస్తే తెలంగాణ):



ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ అనుచరులపై తిరగబడిన జనం

# నాలా సమస్యలపై తిరుగుబాటు

**వరదలో జీవితాలు ఇంకెన్నాళ్లు?**

- యాకత్‌పుర ఎమ్మెల్యేకు చేదు అనుభవం
- నాలా అభివృద్ధి పనుల జాప్యంపై ఆగ్రహం
- ఏడాదిన్నర కాలంగా 'ఎస్ఎన్‌డీపీ' పూర్తి చేయకపోవడంపై నిలదీత
- మా బస్తీలో రెండు రోజులు ఉంటే మా బాధలు ఎలా ఉన్నాయో తెలుస్తాయంటూ ఆందోళన
- ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను ఘెరావ్ చేసి అనుచరులపై దాడి చేసిన స్థానికులు
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాకోర్టులో ఎమ్మెల్యేలకు తప్పని భంగపాటు



**సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ) :** వర్షాకాల సమస్యలపై ప్రజలు తిరుగుబావుటా ఎగురవేశారు.. ముఖ్యంగా నాలా సమస్యపై ఇంత కాలం ట్విట్టర్, జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నంబర్ వేదికగా గళం విప్పిన స్థానికులు.. వరద ముంపును పర్యటించేందుకు క్షేత్రస్థాయిలోకి వెళ్లిన ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. గతేడాది వర్షాకాలంలో వరద ముంపుతో నానా ఇబ్బందులు పడితే.. ఎస్ఎన్‌డీపీ (నాలా అభివృద్ధి) పనులను త్వరగా పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపుతామంటూ చెప్పి వెళ్లిపోయి.. మళ్లీ ఏడాది తర్వాత సమస్యను పరిష్కరిస్తామంటూ ముందుకు వస్తున్న నేతలపై ఆగ్రహంతో ఉన్నారు.. ఎస్ఎన్‌డీపీ మొదటి దశ పనులను ఏడాది కిందటే పూర్తి చేయాల్సిన చోట ఏండ్ల తరబడి పనులు మిగతా IVవ పేజీలో

వానలు మొదలైనా

# కదలిక ఏదీ?

**వైద్య, ఆరోగ్య శాఖ ఉదాసీనత**

### పొంచి ఉన్న సీజనల్ ముప్పు.. చర్యలు శూన్యం

**సిటీబ్యూరో, జూన్ 13 (నమస్తే తెలంగాణ):**

వర్షాకాలం మొదలైనా వైద్య ఆరోగ్యశాఖలో కదలిక లేదు. సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించి ఎలాంటి ముందస్తు కార్యచరణ లేదు. అసలే ఒక పక్క కరోనా కలకలం రేపుతున్న సమయంలో సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అయోమయం నెలకొనే పరిస్థితి లేకపోలేదు. సాధారణంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించి వైద్య, ఆరోగ్యశాఖ ముందస్తు కార్యాచరణను రూపొందించాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి. ఈ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దవాఖానల్లో అవసరమైన ఔషధాలు, కావాల్సిన వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సీజనల్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. కానీ వానా కాలం ప్రారంభమైనా ఆరోగ్యశాఖ అధికారులు సీజనల్‌ను ఎదుర్కొనే చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.



### మందుల కొరతతో తప్పని ఇబ్బందులు

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, బస్తీ దవాఖానల్లో మందుల కొరత తీవ్రంగా ఉన్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు బస్తీ దవాఖానలు సహా పలు ఇతర ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరత సైతం వేధిస్తున్నట్లు స్వయంగా సిబ్బందే చెప్పడం గమనార్హం. మిగతా IVవ పేజీలో





ప్రతాప్‌నగర్‌లో స్కూల్ నడుస్తున్న కమ్యూనిటీ హాల్‌కు తాళం వేయడంతో బయట కూర్చున్న విద్యార్థులు

# నగరం నడిబొడ్డున బడికి తాళం

- ఉచితంగా బస్తీ పిల్లలకు విద్యనందించే స్వచ్ఛంద సంస్థతో వాగ్వాదం
- ప్రతాప్‌నగర్‌లో బస్తీ కమిటీ నిర్వాకం
- పోలీసుల జోక్యంతో తెరుచుకున్న స్కూల్

తాము చదువుకే బడికే తాళాలు వేయడంతో బడిబాట పట్టిన ఆ చిన్నారులు కలతచెందారు. తమకు చదువు చెప్పిన సార్లను బడిలోపలికి రానియకుండా చేసిన బస్తీ నేతల నిర్ణయానికి సిగ్గుపడ్డారు. పేద పిల్లలకు ఉచితంగా చదువునేర్పించడమే వాళ్లు చేసిన తప్పైంది. ఈ బస్తీలోని కమ్యూనిటీ హాల్లో చదువు అస్సలు చెప్పొద్దని 30 ఏండ్ల నుంచి ఎంతోమంది పేద విద్యార్థులకు ప్రాథమిక విద్యనందించిన విషయాన్ని మరిచి మరీ బస్తీ నేతలు బడికి తాళాలు వేశారు. దీంతో చిన్నారులంతా తాళం వేసిన పాఠశాల బయటే కూర్చోవాల్సి వచ్చింది. ఈ ఉదంతం పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో శుక్రవారంచోటుచేసుకుంది. - బంజారాహిల్స్

### బయటే కూర్చోబెట్టి..

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పంజాగుట్ట ప్రతాప్‌నగర్ బస్తీలోని రామాలయం ఆవరణలో ఉన్న జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో సుమారు 30 ఏళ్లనుంచి సుశీలాదేవి మెమోరియల్ స్కూల్ పేరుతో సీనియర్ జర్నలిస్ట్ వామన్‌రావు సహకారంతో ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. బస్తీలోని పేద పిల్లలను చేర్చుకుని 4వ తరగతి దాకా మిగతా IVవ పేజీలో



బస్తీ కమిటీ నేతలతో మాట్లాడుతున్న పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ తదితరులు



## మాగంటికి నివాళి

శుక్రవారం దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబసభ్యులను వారి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాగంటి చిత్రపటానికి నివాళులర్పించారు. చిత్రంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సండ్ర వెంకట వీరయ్య తదితరులు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

# ఎల్లమ్మ కల్యాణం వైభవంగా నిర్వహిద్దాం

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**


అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యాన్ని అందించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. జూలై 1న జరిగే ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల అధికారులతో కలిసి దేవాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తలసాని అధికారులకు పలు సూచనలు చేశారు. 2న జరిగే అమ్మవారి రథోత్సవం కొనసాగే మార్గంలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యా మతలబ్ హై?

**గంజాయి చాక్లెట్ల విక్రేతలకు స్టేషన్ బెయిల్**

### ఏడేండ్లలోపు శిక్షలు పడే సెక్షన్లతోనే స్టేషన్ బెయిల్ అంటున్న పోలీస్

**సిటీబ్యూరో/హయత్‌నగర్, జూన్ 13 (నమస్తే తెలంగాణ):** పోలీసులు తలుచుకుంటే చిన్న కొట్లాట కేసులో నిందితులైన వారికి స్టేషన్ బెయిల్‌కు అవకాశమున్నా.. అరెస్ట్ చేసి కోర్టుకు పంపిస్తారు.. అదే ఎంత పెద్ద కేసైనా తమ వారు అనుకుంటే చట్టంలో ఉండే చిన్నపాటి లోపాలను ఆసరాగా చేసుకొని స్టేషన్‌లోనే బెయిల్ ఇవ్వవచ్చు.. స్టేషన్ బెయిల్ కోసం డబ్బులు డిమాండ్ చేస్తూ తరచూ ఏసీబీకి పట్టుబడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో కేసులలో నుంచి నిందితులను తొలగించడం, సెక్షన్లు తగ్గించేందుకు ప్రయత్నించి కొందరు పోలీసులు ఏసీబీకి పట్టుబడ్డ ఘటనలున్నాయి. సమాజానికి చీడపురుగులా మారిన డ్రగ్స్ మహమ్మారిని ఉక్కుపాదంతో అణిచివేసేస్తామంటూ ప్రభుత్వం ఒక పక్క చెబుతున్నా కొన్ని సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్న చర్యలు పోలీసు శాఖకు ఇబ్బందిగా మారుతున్నాయి. అందుకు మిగతా IVవ పేజీలో



## జీహెచ్ఎంసీలో కొత్తగా బిల్డింగ్ ట్రైబ్యునల్!

రిటైర్డ్ జడ్జిని చైర్మన్‌గా నియమించే అవకాశం

>IVలో



నిత్యం 3వేల మందికిపైగా రోగులు, వారి బంధువులు పంజాగుట్టలోని నిమ్స్ దవాఖానకు వస్తుంటారు. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి నిమ్స్ ప్రవేశ ద్వారం చెరువులా మారిపోయింది. దారిలో వరదనీరు భారీగా నిలిచిపోవడంతో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడ్డారు.

- ఖైరతాబాద్, జూన్ 13



## రాత్రిపూట ఇంట్లో దూరి శ్రీగంధంచెట్లు నరికి..

>IIలో